అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 16 అక్టోబర్ 2024 పేజీలు : 04

# వైద్యుల నియామకానికి చర్యలు చేపట్టండి

**- మంత్రి సత్యకుమార్‌కు కాలవ విజ్ఞప్తి**



మంత్రి సత్యకుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

రాయదుర్గం ప్రభుత్వాసుపత్రిలో తగినంత మంది వైద్యులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యదవ్ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం సాయంత్రం విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆసుపత్రి సమస్యలను ఆయనకు వివరించారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు రాయదుర్గం ఆసుపత్రిని వంద పడకల సామర్థ్యానికి పెంచానని గుర్తు చేశారు. అప్పట్లోనే 22డాక్టర్ పోస్టులను ప్రభుత్వం మంజూఉ చేసిందన్నారు. తర్వాత వైసిపి ప్రభుత్వం రాయదుర్గం ఆసుపత్రిని పట్టించుకోలేదన్నారు. కేవలం 11మంది డాక్టర్ పోస్టులను మాత్రమే భర్తీ చేసిందన్నారు. తదనంతరకాలంలో ఒకరు సస్పెన్షన్‌కు గురికాగా మరో ఆరుగురు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలపై సగటున రోజుకు 50మంది ప్రజలు వస్తుంటారన్నారు. ప్రసఉత్తతం కేవలం నలుగురు డాక్టర్లు మాత్రమే మిగిలారన్నారు. దీంతో ఓపితో పాటు ఆసుపత్రిలో చికిత్స పొందే రోగులకు సేవలందించడానికి చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. అందువల్ల సాధ్యమైనంత త్వరగా తగినంత మంది డాక్టర్లను నియమించాలని మంత్రిని కోరారు.

# గ్యాంగ్‌రేప్ కేసు ఛేదింపు

**- 5 మంది అరెస్ట్ - ఒకరు పరారీ**
**- జిల్లా ఎస్‌పి రత్న**



వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్‌పి రత్న

**హిందూపురం టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

చిలమత్తూరు మండలం నల్లబొమ్మనపల్లి గ్రామ సమీపంలో ఈ నెల 12వతేదీ అర్ధరాత్రి అత్తాకోడలిపై జరిగిన గ్యాంగ్‌రేప్ కేసును పోలీసులు ఛేదించారు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ నిందితులు ఎవరైనా వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. దీంతో జిల్లా ఎస్‌పి రత్న రంగంలోకి దిగారు. మంగళవారం హిందూపురం రెండవ పట్టణ పోలీసుస్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి రత్న కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి అతని భార్య, అతని కుమారుడు కోడలుతో కలిసి చిలమత్తూరు మండలం నల్లబొమ్మనపల్లి గ్రామ సమీపంలోని ఆర్‌ఎన్ పేపర్‌మిల్లు పరిశ్రమలో పనులు చేస్తూ అక్కడే నివసిస్తున్నారు. ఈ క్రమంలో గత శనివారం 6 మంది ద్విచక్రవాహనాల్లో వచ్చి వారిని బెదిరించి నగదు దోచుకోవడమే కాకుండా తండ్రి కొడుకు ముందే అత్తాకోడలిపై అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు 48 గంటల్లోనే కేసును ఛేదించారు. హిందూపురం పట్టణం త్యాగరాజునగర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు, లేపాక్షి మండలానికి చెందిన ఒకరు. వీరితో పాటు ముగ్గురు మైనర్లు వున్నారని ఎస్‌పి తెలిపారు. హిందూపురం పరిధిలోని పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి హిందూపురం సమీపంలోని బిట్ కళాశాల సమీపంలో వున్న డంపింగ్‌యార్డు వద్ద నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 5200 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన హిందూపురం డిఎస్‌పి మహేష్, సిఐలు, సిబ్బందిని ఎస్‌పి అభినందిస్తూ నగదు రివార్డులను అందచేశారు.

# కలలు కనండి సాకారం చేసుకోండి

**ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు**

**పెనుకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

కలలు కనండి వాటిని సాకారం చేసుకండి అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ జోలీ చేనేత శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసి బస్టాండ వద్ద అబ్దుల్ కలాం విగ్రహ ఆవరణంలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మంత్రి సవిత పాల్గొని మాట్లాడారు. కలలు కని సాకారం చేసుకోవాలని అబ్దుల్ కలాం హితవుచెప్పారని ఆమె గుర్తు చేశారు. నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు అబ్దుల్ కలాం అని అన్నారు. ఆయన దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి అన్నారు. కలాం జీవితం ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారత దేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరుపొంది, భారతరత్న అవార్డు గ్రహిత నిలిచారన్నారు. ఆయన చేసిన బోధనలు భావితరాలకు ఎప్ప టికి మార్గదర్శనం ఉంటాయని ఆమె అన్నారు. అంతకు ము ందు ఆమె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాధవనాయుడు, ఎంఎస్ మూర్తి, పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీరాములు, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, మండల కన్వీనర్ సిద్దయ్య, జిల్లా అధికార ప్రతినిధి రఘువీరా చౌదరిలు పాల్గొన్నారు.



అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి సవిత

# 3 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం

**- అసలైన పల్లె పండుగ అంటే ఇదే.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**- రాజీవ్ కాలనీ పంచాయితీలో పల్లె పండుగ కార్యక్రమం**
**- 70 లక్షలతో పంచాయితీలో రోడ్ల నిర్మాణం .. ఎమ్మెల్యే దగ్గుపాటి**
**- రాజీవ్ కాలనీలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం..**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

నెల రోజుల్లోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 4 పంచాయితీల పరిధిలో మూడు కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని, అసలైన పల్లె పండుగ అంటే ఇదేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాజీవ్ కాలనీ పంచాయితీలో జరిగిన పల్లె పండుగ వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించాలి. కలాం చిత్రపటానికి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ కాలనీలో చేపట్టిన పనుల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేనివిధంగా అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే పెద్ద ఎత్తున గ్రామాలకు నిధులు విడుదల చేసి.. ఒక పండుగ వాతావరణం తీసుకొచ్చిందన్నారు. ఇందులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాత్ర ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. రాజీవ్ కాలనీ పంచాయితీలో మాత్రమే 70 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. 11 పనులు చేపట్టగా ఇప్పటికే రెండు పనులు పూర్తి చేశామన్నారు. త్వరలోనే వాటన్నింటినీ పూర్తి చేసే మరో కోటి రూపాయలతో రాజీవ్ కాలనీలో సమస్యలు తీర్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు. ఒక రాజీవ్ కాలనీ పంచాయితీలో 43 లక్షల రూపాయలు, ప్రతి నెల ఒకటవ తేదీ ఉ దయాన్నే పింఛన్ల రూపంలో అందిస్తున్నట్లు చెప్పారు. వచ్చే దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు అందిస్తామని కూడా చెప్పారు. రాజీవ్ కాలనీలో స్థలం అందుబాటులో ఉంటే ఇక్కడ కూడా ఒక అన్న క్యాంటీన్‌ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ ఎ ంపిడిఓ దివాకర్, ఎంపిపి గుజ్జల వరలక్ష్మి, రాజీవ్ కాలనీ సెక్రెటరీ రాజీవ్ రావ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్‌కుమార్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు జయరాంరెడ్డి, రాజీవ్‌కాలనీ పంచాయితీ కన్వీనర్ అంకె అశోక్‌కుమార్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, జిల్లా అధికార ప్రతినిధి సంగా తేజశ్విని, మాజీ కార్పొరేటర్ సరళ, తెలుగు మహిళ నాయకురాలు వడ్డేవ భవాని, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కృష్ణకుమార్, దత్తాత్రేయ ఆలయం చైర్మన్ రాయల్ మధు, సర్పంచు ఆశాబి, ఎంపిటిసిలు రమిజాబి, ఆశాబి, తెలుగుదేశం పార్టీ నాయకులు, డాక్టర్ హరికుమార్, లింగమయ్యస్వామి, ఆనందు, డిష్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



02ATP27_02ATP27.qxd 15-10-2024 PM 10:10 Page 1



# కణేకల్లుకు డిగ్రీ కళాశాల మంజూరు చేయండి

**- మంత్రి లోకేష్‌కు కాలవ వినతి**

**కణేకల్లు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

అత్యంత వెనుకబడ్డ రాయదుర్గం నియోజకవర్గంలో విద్యావకాశాలను మెరుగుపరడంలో భాగంగా కణేకల్లులో ప్రభుత్వం డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను కోరారు. మంగళవారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. రాయదుర్గం పట్టణం తరువాత ఎక్కువ జనాభా నివసించే కణేకల్లులో డిగ్రీ కళాశాల ఏర్పాటు అవసరం ఎంతో ఉందన్నారు. ఇటీవలి సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ ఏడాది ఏప్రిల్ 19న కణేకల్లులో పర్యటించారన్నారు. ఆ సందర్భంగా కణేకల్లుకు డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. సాధ్యమైనంత త్వరగా డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని మంత్రి లోకేష్‌ను కాలవ కోరారు. అలాగే రాయదుర్గం పాలిటెక్నిక్ కళాశాలకు కొత్త కోర్సులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కాలవ మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా స్పాంజ్‌ఐరన్ పరిశ్రమల్లో లభించే ఉపాధి అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను ఆరంభించాల్సిన అవసరముందన్నారు. అలాగే కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో కోర్సులను ప్రవేశపెడితే స్థానిక యువతకు ఎంతో మేలు జరుగుతుందని కాలవ వివరించారు. రాయదుర్గం కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. కాంపౌండ్ గోడను నిర్మించాల్సి ఉందన్నారు.

# అప్రమత్తమైన అధికారులు

**డి.హీరేహాళ్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించిన తహాసీల్దార్ అనిల్‌కుమార్

రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ వి. ఐఏఎస్ ఆదేశాల మేరకు మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల తహాసీల్దార్ అనిల్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని వీఆర్‌ఓలు, విఆర్‌ఏలు ఆయా గ్రామాల యువకులు, గ్రామ పెద్దలతో సమాయత్తమై ప్రమాదాలు ఉన్నచోట హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని చిన్న హగరి పరివాహక ప్రాంతాలైన బాదనహాళ్ వద్ద విఆర్‌ఓ ఎద్దుల రఘునాథ్, వీఆర్‌ఏ చిత్రయ్య, ఆ గ్రామపెద్ద నాగరాజుల ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేసి చిన్న హగరి సమీపంలోకి ఎవరు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విఆర్‌ఓలు, విఆర్‌ఏల చేత ప్రజలను రానున్న మరో రెండురోజుల్లో తుఫాన్ ప్రభావం పై చైతన్య పరిచి అప్రమత్తం చేస్తూ ప్రమాదాల నివారించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్టు తహాసీల్దార్ తెలిపారు.

# ఘనంగా ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు


ఏపిజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**డి.హీరేహాళ్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

శాస్త్రవేత్త దివంత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బాలమేధావి ఇంగ్లీష్‌మీడియంస్కూల్ కరెస్పాండెంట్ వన్నూరు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం డి.హీరేహాళ్ మండలంలోని కల్యం గ్రామంలోని బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కరెస్పాండెంట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో కలాం జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించి మీరు కూడా అంతటి మేధావులుగా తయారు కావాలని తెలుపుతూ ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు పలువురు మాట్లాడుతూ కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని పిలుపునిచ్చి ఎంతో మంది యువతకు ప్రేరణ కలిగించిన మహనీయుడు మన ఏపీజే అబ్దుల్ కలాం అని తెలిపారు. భారత రక్షణ రంగాన్ని చూసి ప్రపంచ దేశాల వణుకు తున్నాయంటే దానికి మూల కారకులు అబ్దుల్ కలాం అని కీర్తించారని కొనియాడారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మనం ముందుకు వెళ్ళాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కుందుర్పి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**


మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో వెల్డింగ్ వర్కర్ కమ్మర కిష్ట మృతి చెందడంతో స్థానిక భవన నిర్మాణ కార్మికులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారికి తక్షణ సహాయంగా రూ.5వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మారుతీశ్వరి రామమూర్తి, బేల్దారి రామాంజినేయులు, బేల్దారి వెంకటేషులు, మరిస్వామి, లోకేష్, తలారి పెద్ద ఓబులేసు, భవన నిర్మాణ కార్మికుల సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కంబదూరు రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా నాగరాజు శేఖర్ భాధ్యతలు

**కంబదూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త**


బాధ్యతలు స్వీకరిస్తున్న నాగరాజు శేఖర్

మండలం తహాశీల్దార్ కార్యాలయంలో నూతన రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా నాగరాజు శేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఇతను కుందుర్పి నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న కిరణ్ కొత్తచెరువుకు బదిలీపై వెళ్లారు. ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని రెవెన్యూ సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**అమరాపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ రామారావు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికతో సమావేశానికి హాజరు కావాలన్నారు. అదేవిధంగా మండలంలోని ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, జెడ్‌పిటిసి, గ్రామ సర్పంచులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# ఆకట్టుకున్న లవ్‌రెడ్డి సినిమా ప్రీమియర్ షో

**-పల్లె సీమ ప్రేమకథ -ఈ నెల 18న విడుదల**

**హిందూపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**


మీడియాతో హీరో హీరోయిన్‌లు

ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు నేటి విటిని తలపిస్తూ నాతనంగా నిర్మించిన లవ్‌రెడ్డి చిత్రం ఈ నెల 18న విడుదలవుతున్న సందర్భంగా హిందూపురంలోని ఎస్‌సి కాంప్లెక్స్‌లో ప్రదర్శించిన ప్రీమియర్ షో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. హిందూపురం పొరుగునే వున్న కర్ణాటకకు చెందిన అంజన్ రామచంద్ర, శ్రావణిరెడ్డి తొలిసారిగా సినీరంగ ప్రవేశం చేసి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. హిందూపురానికి చెందిన మదనగోపాల్‌రెడ్డి, తదితరులు చిత్రాన్ని నిర్మించగా దర్శకుడు స్మరన్‌రెడ్డి అద్భుత రీతిలో తెరకెక్కించారు. ప్రీమియర్‌షో తిలకించిన అనంతరం ప్రేక్షకులు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో మనసకు హక్కునేలా ప్రేమకథ చిత్రం నిర్మించారని ప్రశంసించారు. హీరో హీరోయిన్లు మీడియాతో మాట్లాడుతూ తొలిసారి తేరేంగ్రటం చేసిన తమను ప్రేక్షకులు సినిమాను చూసి ఆశీర్వదించాలని కోరారు. నిర్మాత మదన్‌గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో 150 థియేటర్లలో సినిమా విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆడ కూతుర్ని రక్షిద్దాం

**గుమ్మఘట్ట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**


సమావేశంలో మాట్లాడుతున్న వైద్య విద్యాబోధకులు కేంచే లక్ష్మినారాయణ

ఆడ కూతుర్ని రక్షిద్దామని, చదివిద్దామని మహిళా జాతికి రక్షణ లేకుంటే సృష్టి లో మానవ జాతి లేకుండా పోతుందని పిహెచ్‌సి గుమ్మఘట్ట వైద్యాధికారి డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు గుమ్మట్ట మహాత్మ గాంధీ జ్యోతిరావుపూలే గర్ల్స్ రెసిడెన్సియల్ స్కూల్ నందు బేటి బచావో-బేటీ పడవో కార్యక్రమంను నిర్వహించారు. స్కూల్ ఆడ పిల్లలకు అవగాహన సమావేశంలో డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఆడ పిల్లలకు రక్షణ లేకపోతే మంరియు ఆడ పిల్లలకు విద్య అభివృద్ధి లేకపోతే సమాజం అభివృద్ధి అసాధ్యమని, చిన్న వయస్సులో ఆడ పిల్లలకు పెళ్ళిళ్లు చేయడము వలన మాత శిశు మరణాలు పెరిగి పోతాయని, ఆడపిల్లలు బాగా చదవాలని, తద్వారా ఆరోగ్య వంత మయిన జాతిని నిర్మించుకోవడం సాధ్యమని తెలిపారు. ఆరోగ్య విద్యా బోధకులు లక్ష్మినారాయణ మాట్లాడుతూ తల్లి కడుపులో ఆడ శిశువు లకు రక్షణ లేకుండా పోయిందని, తల్లి గర్భవతి గా ఉన్నప్పుడు స్కానింగ్ చేయించు కొని ఆడ శిశువు ఉందని తెలుసుకుని అబార్షన్ చేయించుకొంటున్నారని, తద్వారా ఆడ సంతతి తగ్గుతుందని, పిహెచ్‌సిఎన్‌డిటి చట్టము ప్రకారం తల్లులు కడపులో శిశువు లింగ నిర్ధారణ కొరకు స్కానింగ్ చేయడం చట్ట రిత్యా నేరమని, అలాంటివి జరిగితే స్కానింగ్ చేసిన డాక్టర్ పై మరియు సంహరించిన వారిపై జరిమానాతో పాటు జైలు అమలు చేస్తారని తెలిపారు. స్కూల్ ఆడపిల్లలకు గుడ్‌టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి, సిహెచ్‌ఓ మురళీధర్, సూపర్వైజర్ ఆది జయమ్మ, ఎఎన్ఎం, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

## గుత్తి పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్‌పి

**గుత్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**


జిల్లా ఎస్‌పి రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి అర్బన్ పోలీసుస్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్‌పి జగదీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్లు పూర్తి అయిన నేపథ్యంలో జిల్లాపర్యటనలోభాగంగా ఆయన స్థానికస్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి సర్కిల్ పరిధిలోని నేరాల గురించి ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డిఎస్‌పి ఆముదాల శ్రీనివాస్, స్థానిక సిఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# గుమ్మఘట్టలో పల్లె పండుగ

**గుమ్మఘట్ట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**


భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

మండల కేంద్రమైన గుమ్మఘట్టలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో వివిధ రకాల అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ కళ్యాణదుర్గం, నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ఎంపిడిఓ బి.రామకృష్ణ, సర్పంచ్ కెకె. విజయలక్ష్మి, యం.బి. సురేష్, ఏపిఓ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత ఎపిజె అబ్దుల్‌కలాం జీవితం స్ఫూర్తిదాయకం

**పుట్టపర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**


దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంతో మహమ్మద్‌రఫి (ఫైల్‌ఫోటో)

భారత మాజీ రాష్ట్రపతి దివంగత ఎపిజె. అబ్దుల్ కలాం జీవితం నేటియువతకు స్ఫూర్తి దాయకమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగపు కార్యదర్శి మహమ్మద్ రఫి పేర్కొన్నారు. మంగళవారం ఎపిజె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగానివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అబ్దుల్ కలాం భౌతికంగా మరణించినప్పటికీ ఆయనచేసిన సేవలు సూర్యచంద్రాదులు ఉన్నంతవరకు స్మరించుకునేలా చేశాయని కొనియాడారు. భగవాన్ సత్యసాయి బాబా దర్శనార్థంఆయన పుట్టపర్తికి ఎన్నో సార్లు విచ్చేశారని, అటువంటి మహనీయుడిని పుట్టపర్తి విమానాశ్రయంలో కలుసుకునే అవకాశంను మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి కల్పించడం జరిగిందని, అదిఒక మధుర జ్ఞాపకంగామిగిలిపోయిందన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

**-జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్**

**పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబర్ 15, ప్రభాతవార్త**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

జనసంరక్ష, పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై పథకాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 100 శాతం లక్ష్యంతో బ్యాంకర్లు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 467 గ్రామ పంచాయతీలలో ఈ నెల 15 నుండి 2025 జనవరి 15 వరకు తగిన రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే ఈ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయా గ్రామాల బ్యాంకుల్లో జనసంరక్షణ, ప్రధానమంత్రి ప్రమాద బీమా యోజన పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని, డిఆర్‌డిఎ, పశుసంవర్థకశాఖ, మత్స్యశాఖ, పంచాయతీ అధికారులు,ఎల్‌డిఎంలు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం ఎ.వి.రమణకుమార్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిపిఓ సమత, పశుసంవర్థకశాఖ అధికారి శుభదాస్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన సంయుక్త కలెక్టర్


సిబ్బందికి సూచనలు ఇస్తున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**పుట్టపర్తి (కల్చరల్), అక్టోబర్ 15, ప్రభాతవార్త**

పుట్టపర్తి జిల్లాకలెక్టరేట్ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అల్పపీడన పరిస్థితుల సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టి.వి.ద్వారా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారాన్ని తెలుపాలనికంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని ఆదేశించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ పరిస్థితులపై దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు.

# అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**బెలుగుప్ప, అక్టోబర్ 15 ప్రభాతవార్త**


అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న మారెన్న

మండల కేంద్రంలో సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంతి ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత ఎస్.నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మారెన్న మాట్లాడుతూ.. ఏపిజె అబ్దుల్ కలాం గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. భారతదేశానికి రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా ఎన్నో సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎరిస్వామి, శివ, సంధ్య, భారతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ కార్యక్రమం

**బెలుగుప్ప, అక్టోబర్ 15 ప్రభాతవార్త**


భూమి పూజ నిర్వహిస్తున్న మండల ప్రభుత్వ అధికారులు

మండల పరిధిలోని తగ్గపర్తి, బెలుగుప్పలలో పల్లె పండుగ కార్యక్రమం ఎంపిడిఓ లక్ష్మినారాయణ, డిఇ మహ్మద్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తగ్గపర్తి గ్రామానికి 13 లక్షల రూపాయలు సిసి రోడ్లు, నిధులు మంజూరు అయ్యాయని, ఈ రోజు ఆ గ్రామంలో భూమిపూజ కూడా టిడిపి నేతలు ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులోభాగంగా బెలుగుప్పగ్రామంలో 20,10,000 సిసిరోడ్లు మంజూరయ్యాయని, ఎస్సీ కాలనీలో సిసిరోడ్లను భూమి పూజను నిర్వహించారు. అరెస్టైక్చర్‌కు 45వేలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, రాధకృష్ణ, వెంకటనాయుడు, గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు, ఎన్‌ఆర్‌జిఎస్ ఏపిఓ సూర్యప్రకాష్, ఎన్‌ఆర్‌జిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడా విద్యార్థులు

**బెలుగుప్ప, అక్టోబర్ 15 ప్రభాతవార్త**


ప్రతిభ చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బెలుగుప్ప మండల పరిధిలో గంగవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సి.రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన పట్ల ప్రధానోపాధ్యాయులు సి.రిజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో నెగ్గిన విద్యార్థులు అండర్-14, అండర్-17 హ్యాండ్ బాల్ పోటీల్లో అండర్-14 విద్యార్థులు బాలికలు జి.మెహంతాజ్, జే.తేజశ్వి బాలుర విభాగం, పి.నూర్‌మహ్మద్ గుంటూరు జిల్లాలో తెనాలిలో 26 నుంచి 28 వరకు పోటీలో పాల్గొంటారు. అండర్-17 బాలికలు హ్యాండ్‌బాల్‌లో ఎస్.సానియా, వై.వైష్ణవి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలు ఎన్టీఆర్ జిల్లాలో క్రీడా పోటీల్లో పాల్గొంటారు. షాట్‌పుట్, అండర్-19 విభాగంలో జి.కిరణ్‌కుమార్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. కర్నూలు జిల్లాలో 25 నుంచి 27 వరకు క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటరాముడు, నారాయణస్వామి, పవన్‌కుమార్, పిడి.తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు వాయిదా

**- 23, 24, 25 తేదీల్లో రెవిన్యూ డివిజన్ల వారిగా ఇంటర్వ్యూలు**

**- మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పీడీ డా॥బి.ఎన్.శ్రీదేవి**

**ఉరవకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త**


విలేఖరులతో మాట్లాడుతున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డా॥బి.ఎన్.శ్రీదేవి

ఈనెల 16వ తేదీ నుండి మూడు రోజులపాటు జిల్లాలో కొనసాగాల్సిన అంగన్‌వాడీ పోస్టుల భర్తీ ఇంటర్వ్యూలను భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వాయిదా వేయడం జరిగిందని మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ప్రాజెక్ట డైరెక్టర్ డా॥బి.ఎన్.శ్రీదేవి తెలిపారు. మంగళవారం పీడీ విలేఖరులతో మాట్లాడారు. భారీ వర్షాల్లో గర్భిణీ మహిళలు, బాలింతలు, ఇంటర్వ్యూలకు హాజరు కావడం కష్టతరమవుతుందన్నారు. ఈనెల 23న అనంతపురం రెవెన్యూ డివిజన్‌లో, 24న కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్‌లో, 25న గుంతకల్లు రెవెన్యూ డివిజన్‌లో ఇంటర్వ్యూలు కొనసాగుతాయన్నారు. జిల్లాలో 11 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 9 అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు, 4 మినీ అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు, 71 సహాయకుల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని పీడీ వివరించారు.

# బీసీ కాలనీలో రోడ్డుపై నీరు నిలబడకుండా చర్యలు చేపట్టండి

**- తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు విన్నవించిన నింబగల్లు ప్రజలు**

**ఉరవకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త**


తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న నింబగల్లు ప్రజలు

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలోని బీసీ కాలనీలో రోడ్డుపై నీరు నిలబడకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ కాలనీవాసులు కోరారు. మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సుశీలమ్మ, అంపమ్మ, సువర్ణ, ఎర్రమ్మ తదితరులు మాట్లాడుతూ కాలనీలో సిమెంట్ రోడ్డు సరిగా లేనందున వర్షం వస్తే నీరు మొత్తం రోడ్డపై నిలబడి ఇళ్లలోకి వస్తున్నాయని వాపోయారు. వర్షపు నీరు నిలబడటంచేత అపరిశుభ్రత ఏర్పడి దోమల వ్యాప్తి జరిగి వ్యాధుల బారిన పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో కొత్త సిమెంటు రోడ్డు నిర్మించి ఇబ్బందులను తొలగించాలని కోరారు. దీంతో స్పందించిన తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఈ విషయమై ఎంపీడీఓతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# సాధారణ ఎన్నికల్లో పనిచేశాం..వేతనాలు ఇవ్వండి

**- తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు విన్నవించిన ఫోటో, వీడియో గ్రాఫర్లు**

**ఉరవకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త**


తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సాధారణ ఎన్నికలు -2024 ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో నెలరోజులపాటు ఎన్నికల్లో పనిచేశామని తమకు రావాల్సిన వేతనాలను ఇవ్వాలని ఫోటో, వీడియో గ్రాఫర్లు వన్నూరుస్వామి, వేణు, మల్లికార్జున, శర్మస్, ఖాధర్, రాజేష్, వేణుగోపాల్, నారాయణస్వామి, మల్లేష్ తదితరులు కోరారు. మంగళవారం వారు పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈ మేరకు తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము 15 మంది ఫోటో, వీడియో గ్రాఫర్లు అధికారుల వెంట వివిధ టీముల్లో పగలు రాత్రి పనిచేశామని అయితే ఎన్నికలు ముగిసి దాదాపు 4 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు తమకు రావాల్సి వేతనాలను చెల్లించలేదన్నారు.వేతనాలు వస్తాయని కుటుంబ పోషణ నిమిత్తం అప్పులు చేశామని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# నవతరానికి ప్రేరణ భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

**- కె.వి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా కలాం 93వ జయంతి**

**ఉరవకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

నవరతానికి ప్రేరణ భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని విశ్రాంత పట్టా ఖాజాపీరా, బి.ఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహిత బెంజిమన్, భారత సేవా రత్న అవార్డు గ్రహిత మల్లికార్జున అన్నారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని కె.వి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత అధ్యక్షతన ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను ఆధిరోహించిన మహనీయులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. భారత రక్షణ వ్యవస్థ తన కాళ్లపై తాను నిలబడటానికి కలాం చేసిన కృషి అమూల్యమన్నారు. ముఖ్యంగా క్షిపణులు తయారు చేయడంలో సొంత టెక్నాలజీను అభివృద్ధి చేసి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరు గడించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేష్, శ్రీహరి, కృష్ణనాయక్, బాషా, బ్రహ్మయ్య, సుధాకర్, ప్రభావతి, పీడీలు శ్రీనివాసులు, రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.


కె.వి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

03ATP15_03ATP15.qxd 15-10-2024 PM 11:52 Page 1



# పరుగో పరుగు - లిక్కర్ బ్రాండ్‌ల కోసం మద్యం షాపు యజమానుల కుస్తీ

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

నూతన మద్యం పాలసీలో భాగంగా కొత్త మద్యం దుకాణాలను లాటరీ ద్వారా పొందిన వ్యాపారులు ఎక్కువ బాగా అమ్మకాలు జరిగే లిక్కర్ బ్రాండ్ల కోసం ఐఎంఎల్ డిపో వైపు పరుగులు తీస్తూ కుస్తీ పడుతున్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాకు సంబంధించి అనంతపురం నగరంలోని వున్న ఐఎంఎల్ డిపో వద్దకు మద్యం షాపు యజమానులు బారులు తీరి తమకు కావాల్సిన మద్యం వుందా లేదా అని ఆరా తీస్తున్నారు. మార్కెట్‌లో డిమాండ్ వున్న సరుకు ఎక్కువ భాగం తమకే కావాలి అంటూ ఐఎంఎల్ అధికారులకు విన్నవించుకుంటున్నారు.

మద్యం లభ్యతను బట్టి వ్యాపారులకు సరుకు సర్దుతామని ఐఎంఎల్ డిపి మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి మద్యం వ్యాపారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి మద్యం వ్యాపారులకు ఆన్‌లైన్ ద్వారా ఆండెంట్ స్వీకరించి వారికి అవస రమైన మద్యాన్ని సరఫరా చేస్తున్నామని మంగళవారం 12 గంటల వరకు ఇండెంట్‌లు స్వీకరిస్తామని తెలిపారు. లిక్కర్ కంపెనీ నుండి మరింత సరుకు రావాల్సి వుందని సరుకు వచ్చిన తక్షణం మద్యం షాపులకు ఇస్తామని అంత వరకు ఉన్న వాటితోనే సర్దుకోవాలని వ్యాపారులకు సూచిస్తున్నారు. ఎం తో ఖర్చు చేసి షాపును లాటరీ ద్వారా దక్కించుకుని వ్యాపారం ప్రారంభి ంచాలనుకునే తరుణంలో మార్కెట్‌లో డిమాండ్ వున్న మద్యం అందు బాటులో లేకపోయేసరికి పలువురు మద్యం వ్యాపారులు ఆందోళన చెందుతున్నట్లు కనిపిస్తోంది. ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ప్రకటించిన వెంటనే డిమాండ్ వున్న మద్యాన్ని డిపోలకు సరఫరా చేసి వుంటే ఈ పరి స్థితి వచ్చేదికాదని చర్చించుకుంటూ కనిపించారు. తమకు కావాల్సిన మద్యా న్ని తీసుకెళ్లడానికి వాహనాలతో ఐఎంఎల్ డిపో వద్దకు మద్యం వ్యాపారులు తరలిరావడంతో ఆ ప్రాంతం మొత్తం తీవ్రమైన వాహన రద్దీ నెలకొంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రముఖ లిక్కర్ బ్రాండ్ కంపెనీలతో మాట్లాడి మార్కెట్‌లో డిమాండ్ వున్న సరుకును డిపోలకు సప్లై చేయాలని పలువురు వ్యాపారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# నిధులు విడుదల చేయకనే పల్లె పండుగలా
## - వెన్నపూస రవీంద్రారెడ్డి విమర్శ

అనంతపురం సిటీ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం నాలుగు నెలల పాలనలో పంచాయితీలకు పైసా నిధులు ఇవ్వకున్నా పల్లె పండుగ పేరిట ఆడంబరంగా కార్యక్రమాలు చేపట్టడం సిగ్గు చేటని వైఎస్‌ఆర్‌సిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్య క్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఆర్‌జిఎస్ ద్వారా ఇచ్చిన నిధులతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతు న్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు చిల్లిగవ్వకూడా నాలుగు నెలల పాలనలో ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అంతేకాకుండా గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన పనులకు కూడా ఇప్పుడు పనులను ప్రారంభి స్తున్నారన్నారు. ఆగస్టు 15కు జెండా పండుగకు 10వేల రూపా యలు నిధులు విడుదల చేస్తామని ఆడంబరంగా ప్రకటించి చివరకు జనరల్ ఫండ్స్ నుంచి తీసుకోవాలని జీఓ విడుదల చేయడం సిగ్గు చేటు అన్నారు. గత వైసీపీ పాలనలో గ్రామాలలో రూ.20వేల కోట్లకుపైగా ఖర్చు చేసి ప్రతి గ్రామ ంలోనూ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్‌ఆర్ హెల్త్‌క్లీని క్‌లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అయితే నేడు పల్లె పం డుగ పేరిట ఆర్బాటంగా కేంద్రం నిధులతో టిడిపి నేతలు గ్రామ సభల పేరిట మభ్య ఎట్టే ప్రయత్నం చేస్తున్నా రన్నారు. అంతే కాకుండా పల్లె పండుగ పేరుతో నిర్వ హిస్తున్న గ్రామ సభలలో ప్రజల నుంచి ఎన్నిక కాబడిన వైకాపా సర్పం చులు, ఎంపిపిలు, జడ్పిటిసిలకు కనీస స్థానం కల్పించకుండా టిడిపి గ్రామ సభలను నిర్వహిస్తుండటం సిగ్గు చేటన్నారు. రాజ్యా ంగ బద్దంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధు లను అవమా నపరిచే విధంగా వ్యవహరించడం సరికాదని ఇప్పటికైనా పద్దతి మార్చుకోవాలని ఆయన సూచించారు.



మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

## ఏపి క్రీడల అండర్-19 రెజ్లింగ్ ఛాంపియన్ గోల్డ్ మెడల్ యు.రంగస్వామి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

స్థానిక అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ జూనియర్ కాలేజీలో ప్రథమ సంవత్సరం ఎంపిసి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థి యు.రంగస్వామి విజయవాడలో జరిగిన అండర్-19 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ సంద ర్భంగా కళాశాల యాజమాన్యం వారు మాట్లాడుతూ.. విద్యార్థి ఎంతో కఠినమైన శిక్షణ అంకితభావంతో ఈ విజయాన్ని సాధించడం జరిగిందన్నారు. మీరట్‌లో జరగబోయే జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక కావడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. కాగా విద్యార్థి రంగస్వామి తన విజయానికి కారకులైన తల్లిదండ్రులకు తన క్రీడా కోచ్‌లకు కళాశాల ప్రిన్సి పాల్‌కి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని అభినందించిన వారిలో డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభా కర్ రాజు, కళాశాల కార్యదర్శి డాక్టర్ కె.నిర్మలమ్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.రామ్మోహన్ సభ్యులు ఎ.ఎర్రి స్వామి, డా.ఎం.రవీంద్ర, సాంబశివరావు శారద, పిడి శ్రీనివాసులు రెడ్డి ప్రసాద్ ఉన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటమే ప్రభుత్వ లక్ష్యం
### - మండల వ్యవసాయ అధికారిణ లీనా వసుంధర
### -జి కొట్టాల, కాళాపురంలో పొలం పిలుస్తోంది



ఏ పంటకు ఏ మందులను వాడాలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం



పత్తి పంటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారిణ

పామిడి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటమే ప్రభుత్వ లక్ష్యమని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర పేర్కొన్నారు. మండల పరిధిలోని జి.కొ ట్టాల, కళాపురంగ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తో ంది కార్య క్రమాన్ని నిర్వహిం చారు. రైతులు వ్యవసాయ మెలుకువలు పాటిస్తూ సాగుచే సినపంటల్లో ఆశించిన దిగుబడులను సాధజంచాలన్నదే మా అభి మతం అని ఈ క్రమంలో వారికి అవసరమైన సల హాలు సూచనలు అంది స్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకుంటూ ఆధునిక పద్దతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తక్కువ పెట్టుబ డితో ఎక్కు వ సాధజంచేలా రైతుల్లో అవగాహన పెంపొందించడమే పొలం పిలుస్తోంది ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అనంతరం రైతులు సాగు చేసిన పంట పొలాలను పరిశీలించి ఏ పంటకు ఏ మందులను వాడాలి, ఎప్పుడు వాడాలో మండల వ్యవసాయ అధికారిణజ లీనా వసుంధర వివరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ చిరంజీవి, ఎంపిఈఓ రామాంజి నేయులు, రైతులు బాలిరెడ్డి, సంజీవరెడ్డి, కేశవ, నల్లపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధికి మహర్ధశ
### - ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడి

పామిడి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

గ్రామీణాభివృద్ధికి పాటుపడాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధికి మహర్ధశ కలుగు తుందని ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడించారు. గ్రామ పంచాయి తీలను అభివృద్ధిలో పరుగులు తీయించటమే ప్రభుత్వ లక్ష్యంగా పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఎద్దులపల్లిలో గ్రామ సభలు నిర్వహించిన అధికారులు ప్రజల సమస్యలను తెలుసుకుంటూనే రూ.25 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎంపిడిఓ తేజోష్ణ భూమిపూజ చేపట్టారు. అభివృద్ధి పనులతో పల్లె ప్రగతికి బాటలు వేస్తున్న ప్రభుత్వం పల్లె పండుగ పేరుతో ప్రజల సంక్షేమం గ్రామాల అభివృద్ధికి శ్రీకా రం చుట్టడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి కృష్ణకుమార్, ఏపిఓ మల్లేశ్వరి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎంపిడిఓ తేజోష్ణ

## యువ విద్యార్థులకు స్ఫూర్తి ప్రధాత అబ్దుల్ కలాం

అనంతపురం సిటీ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

విద్యార్థులకు స్ఫూర్తి ప్రధాతగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం చిరస్థాయిగా నిలుస్తారని జేఎన్ టియు విసి సుదర్శన్ రావు కొనియాడారు. మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జేఎన్‌టియుఏ పరిపాలన భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టియు విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుంచి వచ్చి తన కృషి పట్టుదలతో దేశం గర్వించే స్థాయికి శాస్త్రవేత్తగా ఏపిజే అబ్దుల్ కలాం ఎదిగారన్నారు. విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తూ తన జీవితం చివరి వరకు విద్యార్థులతోనే మమేక మయ్యారన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలు చరిత్రలో నిలిచి పోతాయన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.



అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జేఎన్‌టియు విసి సుదర్శన్‌రావు

## కూడేరు మండలంలో ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం



పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కూడేరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

కూడేరు మండల కేంద్రం లోని గొటుకూరు, కమ్మూరు పంచాయితీలోని గ్రామాలకు సంబంధించి మంగళవారం రోజున పల్లె పండుగ కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉపాధి హా మీ పథకం ద్వారా గొటు కూరు గ్రామంలో 12 లక్షలు రూపాయలతో, కమ్మూరు 11 లక్షల రూపాయలతో నిర్మించే సిమెంట్‌రోడ్ల పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అలాంటి అరవకూరు గ్రామంలో కూడా 9 లక్షల సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపిడిఓఓ కుళ్లాయిస్వామి, పిఆర్ఏఈ రమణయ్య, ఏపిఓ తులసి ప్రసాద్, టిడిపి నాయకులు పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సచి వాలయం సిబ్బంది, గ్రామ సర్పంచు మంద సునీత, అరవకూరు టీడీపీ అధ్యక్షులు బంది శ్రీరాములు, మండల టిడిపి నాయకులు పుట్టా నరేష్, టిడిపి నాయకులు నారాయణ, సంజమ్మ, కుళ్లాయమ్మ, ముత్యాలక్క, బండే అంజి, సంగన్న, ప్రసాద్, ఓబులేసు, కావుల నారాయణ, కురుబ శ్రీని వాసుల, గ్రామ ఉపాధ్యక్షులు వెంకటేష్, నాగశేఖర్, సుబ్బారాయుడు, బట్టి సంగప్ప, రాము, స్కూల్ ఛైర్మన్ పెద్దన్న, శ్రీనివాసులు, ముగనాగరాజు, వినోద్, సిద్దప్ప, యల్లప్ప, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాల దృష్ట్యా రెగ్యులర్ తహశీల్దార్‌ని నియమించండి
### - విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్

కూడేరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల రెవెన్యూ కార్యాలయంలో రెగ్యులర్ తహశీల్దార్ లేకపపోవడంతో రైతులు, విద్యార్థులు పలు రకాల సంకతకాలకు వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రెగ్యులర్ తహశీల్దారుని నియమిం చాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశా రు. విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూడేరు మండలానికి రెగ్యులర్ తహశీల్దార్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని జిల్లాలో అన్ని మండలాల్లో తహశీల్దారు బదిలీలో వచ్చిన వారు బదిలీలు అయిన వారు అన్ని చోట్ల జాయినింగ్ కావడం జరిగిందని అయితే ఇక్కడ కూడేరు లో మాత్రం రెగ్యులర్ తహశీల్దార్‌ని నియమించినా అందుకు విరుద్ధంగా ఆ తహశీల్దార్ జాయిన్ కాకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని, చాలా మంది ప్రజలు సంతకాల కోసం పనులను నియమితం వదిలేసి వచ్చి తహశీల్దార్ కార్యాలయంలో నిరీక్షించాల్సి వస్తుందని తక్షణమే ప్రజల అవసరాలను విద్యార్థిని విద్యార్థుల అవసరాలను గుర్తించి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే రెగ్యులర్ తహశీల్దారుని నియమించాలని సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, విహెచ్‌పిఎస్ మండల నాయకులు కలగళ్ల ముత్యాలు, దళిత సంఘం జిల్లా నాయకులు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

## అంగన్‌వాడీ ఉద్యోగుల ఇంటర్వ్యూలు వాయిదా
### - సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, అక్టోబర్ 15 ప్రభాతవార్త

నేడు జరగాల్సిన అంగన్వాడీ ఉద్యోగుల ఇంటర్వ్యూలు తుఫాను హెచ్చరికల నేపథ్యం, భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వాయిదా వేసినట్లు శింగనమల ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ తెలిపారు. మంగళవారం ఆమె పత్రి కా ప్రకటన విడుదల చేస్తూ శింగనమల ప్రాజ క్టు పరిధిలోని బుక్కరాయ సముద్రం, గార్లదిన్నె, శింగనమల మండలాల అంగన్‌వాడీ ఉద్యోగుల ఇంటర్వ్యూలు తిరిగి ఈ నెల 23-10- 2024న బుధవారం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. కావున అభ్యర్థులు ఈ ప్రకటనను గమనించ గలరు.



సిడిపిఓ ఉమా శంకరమ్మ

## బాలాజీకి డాక్టరేట్ ప్రధానం

అనంతపురం సిటీ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ ఇంజినీరింగ్ మెకానికల్ విభాగంలో పరిశోధన చేసిన బాలాజీకి డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. జేఎన్‌టియుఏ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి పర్యవేక్షణలో బాలాజీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో సిఎఫ్‌డి న్యూమరికల్ సిమ్యూలేటేషన్ ఫర్ ఇన్ టెక్‌లో పీడ్ డిసిగ్న్ అండ్ ఎఫెక్ట్ ఆన్ కాంబూస్టేషన్ అండ్ ఎమిసిషియల్ డీజిల్ ఇంజిన్ అనే అంశంపై పరిశోధనను చేశారు. ఇందుకుగాను యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. చిత్తూరు జిల్లా తిరుచానూరుకు చెందిన బాలాజీ తిరుపతి అన్నమాచార్య ఇంజినీరింగ్ క ళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన బాలాజీని పలువురు అభినందించారు.



డాక్టరేట్ పొందిన బాలాజీ

## నాలుగు పంచాయితీల్లో పల్లె పండుగ వారోత్సవాలు

అనంతపురం రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలో నాలుగు గ్రామ పంచాయితీల్లో మంగ ళవారం పల్లె పండుగవారోత్స వాలనుఅధికారులు నిర్వహించారు. రాచా నపల్లి, కాటిగానికాల్వ, కట్టకిందపల్లి, మన్నీల గ్రామా ల్లో కార్యదర్శులు సర్పంచులు, నాయకుల ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్స వాలను నిర్వహించి ఆ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేపట్టారు. అనంతరం గ్రామాల అభివృద్ధి కోసమే ఈ పల్లె పండుగ వారో త్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పల్లె పండుగ వారోత్సవానికి ఏ గ్రామం లోను ప్రజల నుంచి కాని, నాయకుల నుంచిగాని ఎటువంటి స్పందన లేదు. కాటిగానికాల్వలో ప్రోగ్రామ్ గురించి గ్రామ సర్పంచ్‌కు ఎటువంటి సమాచారం ఇవ్వకపోవంతో పల్లె పండుగ వారో త్సవానికి ఆ గ్రామ సర్పంచ్ హజరూకాలేదు. ఈ కార్యక్రమంలో కట్టకిం దపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి, మన్నీల సర్పంచ్ త్రిలోకనాథ్, పంచాయితీ కార్యదర్శులు మహమ్మద్‌రఫీ, గోవింద్‌రాజులు, హైమావతి, నిఖీల, సచివాలయ ఉద్యోగులు, నాయకులు, రాచానపల్లి పిల్డ్ అసిస్టెంట్ సతీష్‌కుమార్‌రెడ్డి, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మన్నీల, రాచానపల్లి గ్రామాలల్లో పల్లె పండుగ వారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ లెక్కింపు

ఆత్మకూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి హుండీని సోమవారం దేవాదాయ శాఖ పరిశీలకులు, యం, వన్నూరస్వామి, ఈవో బాబు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి హుండీ తెరచి డబ్బులు లెక్కి ంచగా 22,48,779 రూపాయలు ఆరు నెలలకు గాను ఆదాయం వచ్చిందని తెలిపారు. వచ్చిన ఆదాయంను ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. హుండీ లెక్కింపులో పాల్గొన్న భక్తులు సాంప్రదాయ దుస్తులైనా తెల్లపంచ, కండువా ధరించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, శ్రీ భ్రమరాంభికా సేవా సమితి బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంటపై సోషల్ ఆడిట్
### - మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్

శింగనమల, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని శింగనమల, ఆకులేడు, వెస్ట్ నర్సాపురం, తరిమెల, ఉల్లికల్లు, కొరివిపల్లి, కల్లుమడి, రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం వ్యవసాయ సిబ్బందిచే ఈ పంట ఖరీఫ్ -2024 సోషల్ ఆడిట్ నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు.



ఈ పంటపై సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న దృశ్యం

## రేపు వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఈ నెల 17వ తేది బిసి సంక్షేమశాఖ, బిసి కార్పోరేషన్ ఆధ్వర్యంలో శ్రీ మహర్షి వాల్మీ కి రాష్ట్రస్థాయి జయంతోత్సవం నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ కుష్బుకొఠారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు పాతూరులోని విద్యుత్ కార్యాలయం సమీపంలోని శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహమునకు పుష్ప మాలంకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం ఉదయం 11:00 గంటలకు గుత్తి రోడ్ లోని మార్కెట్‌యార్డు పక్కన జిల్లా కన్వెన్షన్ హాల్ లో సభా కార్యక్రమంనిర్వహించ బడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి మధ్యాహ్నం భోజనం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ప్రజలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.



వాల్మీకి మహర్షి ఇమేజ్

## రాచానపల్లిలో పల్లె పండుగకు రాని స్పందన
### ప్రజలు, నాయకులు లేక సచివాలయ, కార్మికులతో కార్యక్రమం ముగించిన అధికారులు.

అనంతపురం రూరల్, అక్టోబర్15ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో అధికారులు నిర్వహించి పల్లె పండుగ వారోత్సవానికి ప్రజలు, స్థానిక నాయకుల నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో అధికారులు కేవలం నాలుగురు టిడిపి నాయకులతోను, సచివాలయ ఉద్యోగులతోను, పంచాయితీ కార్మికులతోను తూతూ మంత్రంగా కార్యక్రమం నిర్వహించి మామా అని పించి, ఏదో మొక్కుబడిగా భూమి పూజ కార్యక్రమం చేట్టారు. గ్రామంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అధికారులు ఏమాత్రం సమాచారం ఇవ్వకపోవడంతో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు కాని, కార్యక్రమానికి రాకపోవడంతో పల్లె పండుగ వారోత్సవం వేళవేళపోయింది. పంచాయితీ కార్యదర్శి గ్రామంలోని కొంతమంది టిడిపి నాయకులకు మాత్రమే సమాచారం ఇస్తు వారు చెప్పినట్లు వ్యవహరిస్తుండంతో గ్రామంలో టిడిపి తరుపున ఉన్న ఎకైక ప్రజాప్రతినిధి అయిన ఎంపిటిసి కృష్ణారెడ్డి, మరికొంతమంది గ్రామంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పల్లె పండుగ వారోత్సవానికి దూరంగా ఉండిపోయిన్నట్లు గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు గుసగుసలాడుకోవడం జరుగుతుంది.

## వంకలోని చెత్తను, పూడికను శుభ్రం చేస్తున్న పనులను పరిశీలించిన అధికారులు

అనంతపురం రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ, రుద్రంపేట పంచాయితీలోని వంకలో పెరు కుపోయిన చెత్త, పూడికను అధికారులు జెసిబిలతో శుభ్రం చేయి ంచారు. మంగళవారం పంచా యితీలోని వంకలో జగుతున్న పూడిక పనులను డిపిఓ నాగరాజు నాయుడు, డియల్‌పిఓ సుమన జయంతి, ఈఓఆర్‌డీ వెం కట నాయుడు, కక్కలపల్లి క్లస్టర్ పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా, ప్రజలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వర్షాల సమయంలో పంచాయితీలోని ప్రజలు ఎవరు వంకలో పెరుకుపోయిన చెత్త, పూడిక సమస్యతో ఇబ్బందులు పడకుండా ఆ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఎటువంటీ ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో వెంకటనే స్థానిక నాయకులతో కలిసి వంక పరిసిరాలలో పెరుకపోయిన చెత్తను, మట్టీ పూడికను జెసిపిలతో తొలగించడం జరు గుతుందన్నారు. వ ంకలో పెరుకపోయిన మట్టీ, చెత్త తొలగి పోతే ఎంత వర్షం వచ్చిన నీరు అంత సజావుగా ముందుకు వెళ్ళిపోతు ందన్నారు. వర్షం నీరు సజావుగా ముందుకు సాగిపోతే కాలనీ ప్రజలకు ఎటువంటీ ఇబ్బందులు ఉండవన్నారు.



వంకలోని చెత్తను, పూడికను శుభ్రం చేస్తున్న పనులను పరిశీలిస్తున్న అధికారులు.

## ప్రజలకు ముఖ్యమైన వంద సేవల డిస్‌ప్లే బోర్డును ఏర్పాటు చేసిన డిప్యూటీ తహశీల్దారు

కూడేరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

కూడేరు మ ండల కేంద్రం లో ప్రజలకు అందుబాటులో ఉన్న వంద ముఖ్యమైన సేవల డిస్‌ప్లే బోర్డును మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు బోర్డును ఏర్పాటు చేసినట్లు తెలుపుతూ అలాగే ప్రతి సోమవారం తహశీల్దారు కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల ప్రజల తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేస్తే వాటిని పరిశీలించి నిర్దేశించిన సమయంలో వారి సమస్యలను వంద శాతం పరిష్కరిస్తామని తెలియజేశారు.



ప్రజలకు వంద సేవల డిస్‌ప్లే బోర్డు

## గుమ్మేపల్లిలోపల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు



సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి

శింగనమల, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మే పల్లి గ్రామంలో మంగళవారం పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు గ్రామ సర్పంచు దేగల లలితమ్మ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణ మూర్తి, ఎంపిడిఓ నిర్మలా కుమారి, ఏపిఓ శ్రీదేవిలు ప్రారంభించారు. ఈ సందర్భ ంగా టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారాలోకేష్, నియోజక వర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు.. గుమ్మేపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయితీలు అభివృద్ధికి ఆమ డ దూరంలో నిలిచాయని, నేడు కూటమి ప్రభుత్వ హయాంలో పంచా యితీలకు వెలుగులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఐఓఆర్డి వెంకటలక్ష్మి, ఉపాధిహామీ ఇసి దామోదర్, టిడిపి నాయకులు దేగల శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షులు బాలరెడ్డి, దేగల శివయ్య, శ్రీనివా సులు, లక్ష్మయ్య, ఓబులేసు, మల్లికార్జున, ఏ.నారాయణస్వామి, బండి ఎరిస్వామి, దేగల కిరణ్, కోయగూర పెద్దన్న, ఓబుళపతి, బాలన్న, వడ్డే నల్లప్ప, రంగనాయకులు, నాగేంద్ర, బెస్త సూర్యనారాయణ, ఓబులేసు, రోశయ్య, పంచాయితీ కార్యదర్శి లీలావతి, నాగరాజు, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లు మోహన్, నారాయణస్వామి, అరుణ్, ఓబిరెడ్డి, నవీన్, మహాలక్ష్మి టిడిపి నేతలు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యఅధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 15 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.దేవి బుక్క రాయ సముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పలురి కార్డు లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చేరోగులకు వైద్యనదుపాయంలు అందుబాటులో ఉంచి రోగులకు మెరుగైయిన వైద్యసేవలు అందించాల న్నారు. అనంతరం నాగరత్నమ్మ మృతిపై ప్రవేట్ మెడికల్ ప్రాక్టీషన్ క్లినిక్ నిర్వహిస్తున్న మునిరెడ్డి పై విచారణ చేపట్టి క్లీనిక్‌న్ సీజ్‌చేసి అతనికి షోకాజ్ నోటీసులు అందజేసి వివరణ ఇవ్వాల్సిందిగా జిల్లా వైద్యాధికారి కోరడమైనది. ఈ కార్యక్రమంలో వారి వెంట డెమో త్యాగరాజు, డాక్టర్ రవిశంకర్, వైద్యాదికారి స్వాతిలక్ష్మి, హెత్ ఎద్యుకేటర్ గంగాధర్, తదితిరులు పాల్గొన్నారు.



మృతిచెందిన నాగరత్నమ్మ ఇంటివద్ద విచారణచేస్తున్న జిల్లా వైద్యాదికారి

## కామారుపల్లి, చిన్నంపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహణ

అనంతపురం రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కామా రుపల్లి, చిన్నంపల్లి పంచాయి తీలోని రైతు సేవా కేంద్రాల సమీపంలోని రైతుల పొలాల్లో ఏఓ శశికళ పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించి రైతులు వేచిన కంది, వేరుశెనగ పంటలను పరిశీలించి రైతులకు వేరుశెనగ, కంది పంటలలో వచ్చు చీడ పీడల నివారణకు గల సస్యారక్షణ చర్యల గురించి సలహలు, సూచనలు చేసి రైతల సం దేహాలను నివృత్తి చేశారు. అనంతరం వారు మట్టీ పరీక్ష ఫలితాల కార్డు లు, కౌలు రైతు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముర ళికృష్ణ, ఉద్యాన విస్తరణ అధికారి రామాంజినేయులు, రైతు సేవా సిబ్బంది అనుపమ, ఇతర శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



కామారుపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు.

## టయోటా ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్
### - అనంత డీలర్‌షిప్‌లో ప్రారంభమైన బుకింగ్‌లు

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

.టయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ని పరిచయం చేసింది. ఇందులో ప్రత్యేకమైన టయోటా జెన్యూన్ యాక్సెసరీస్( టిజిఏ) ప్యాకెజ్‌లు ఉన్నాయి. 2022లో విడుదల అయినప్పటి నుంచి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశ వ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. టయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్‌ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ.. 2022లో విడుదలచే సినప్పటి నుంచి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్థిరమైన మొబిలిటిని అందించడంలో టికెఎం యొక్క నిబద్ధతకు చిహ్నంగా ఉంది. అధిక కస్టమర్ సంతృప్తితో అపూర్వమైన ప్రజా దరణను పొందింది. అన్ని టయో టా డీలర్షిప్‌లలో బుకింగ్‌లు తెరిచి ఉన్నాయి. వినియోగదారులు కారు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చని లేదా వారి సమీప టయోటా డీలర్ షిప్‌ని సందర్శించాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

**CHANGE OF NAME**

I, Bapanapalli Hajira (oldname) c/o Bapanapalli Shaik saifulla, D.No. 13/748-3-6, Kalvagadda Street, Tadipatri-515411 Ananthapuramu, Andhra Pradesh, changing my name from Bapanapalli Hajira(oldname) to Bapanapalli Shaik Hajira (newname) Henceforth I am being called as **Bapanapalli Shaik Hajira** for all purposes.

## టిడిపి సభ్యత్వ నమోదు ఉంటే.. ఒక కుటుంబానికే భరోసా ఉంటుంది

### - పార్టీ నుంచి గుర్తింపే కాదు.. వ్యక్తిగతంగా కూడా ఉపయోగపడుతుంది
### - టిడిపి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యేపరిటాల సునీత
### - దీనిపై విస్తృతంగా అవగాహన కల్పించాలని శ్రేణులకు సూచన

అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అంటే అది కేవలం గుర్తింపు మాత్ర మేకాదని, అది ఒక కుటుంబానికే భరోసా లాంటిదని రాప్తాడు ఎమె ్మల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు యొక్క ప్రాధాన్యత ఏంటన్నది వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై దిశా నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీలో వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే.. రెండేళ్ల పాటు 2 లక్షల వరకు ప్రమాద భీమా సౌకర్యం ఉండేదని, కానీ ఇప్పుడు అదే వంద రూపాయలతో 5 లక్షల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించే అంశంపై ఈ నెల 18వ తేదిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టత ఇచ్చే అవకాశం ఉందన్నారు. కుటుంబ పెద్దకు దురదృష్ట వశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే.. వారి పిల్లల చదువులు, ఉద్యో గాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుందన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే.. శాశ్వత సభ్యత్వం ఉంటుం దన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు, పార్టీని నమ్మిన వారికి అండగా ఉండే విధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చొరవ తీసుకున్నారన్నారు. పార్టీలో ఏదైనా పదవులు కావాలన్నా.. లేదా ఇతర అంశాల్లో ప్రాధాన్యత ఉండాలన్నా.. సభ్యత్వ నమోదు తప్పనిసరి అన్నారు. త్వరలో క్లస్టర్ ఇన్‌చార్జ్ యూనిట్ ఇన్‌చార్జ్ పోలింగ్ బూత్ ఇన్‌చార్జ్‌లకు టెలిగ్రామ్ బాట్ ద్వారా టిడిపి సభ్యత్వ నమోదుకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతకంటే ముందుగా సభ్యత్వ నమోదుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత నాయకులకు సూచించారు.



టిడిపి నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## ఈ ప్రభుత్వంలో రైతులకు కరెంట్ కష్టాలు ఉండకూడదు

### - శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

గత ప్రభుత్వంలో లాగా ఇప్పుడు రైతులకు విద్యుత్ కష్టాలతో పంటలు ఎండిపోవడం వంటి పరిస్థితులు ఉండకూడదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అనా న్నరు. శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈగా బదిలీపై వచ్చిన సురేంద్ర, ఈఈ శివరాం ఎమ్మెల్యే సునీతతో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతతో పాటు ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ని కలిశారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యల గురించి చర్చించారు. ప్రధానంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కోసం సంవత్సరాల తరబడి రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. ప్రధాన్యత వారిగా ట్రాన్స్‌ఫార్మర్లు వచ్చేలా చూడాలన్నారు. అలాగే చాలా లో ఓల్టేజ్ సమస్య ఉందని, దీనిని నివారించాలన్నారు. సిబ్బంది కొరత కారణంగా రైతులు, ప్రజలు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని సునీత సూచించారు. కొన్ని గ్రామాల్లో విద్యుత్ వైర్లు చాలా కిందకు ఉన్నాయని, దీని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అధికా రులు క్షేత్ర స్థాయిలో పర్య టించి వాటిని సరి చేయా లన్నారు. ఎమ్మెల్యే సు నీత చెప్పిన అంశాల మీద క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశ్రీలిస్తామని, సమస్యను వెంట నే పరిష్కరిస్తామని ఎస్ఈ సురేంద్ర, ఈఈ శివరాం చెప్పారు.



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు బొకేను అందజేస్తున్న విద్యుత్‌శాఖ ఎస్ఈ సురేంద్ర

## పల్లె పండుగతోనే గ్రామాలు అభివృద్ధి - శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

పల్లె పండుగ కార్యక్రమంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండ లంలోని అరకటవేముల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 23న 13326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో పనులు గుర్తించి రెండు నెలలు తిరగక ముందే కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడుతో ందన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముం దుకు వెళుతోందన్నారు. అంతేకాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్క టిగా అమలు చేయడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి ఏమి చేయకుండా నిర్వీర్యం చేసిందన్నారు. అందరి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా చిత్తశుద్ధితో పనిచేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ రాయితీతో అందిస్తున్న పప్పు శనగ ప్యాకెట్లను రైతు లకు అందచేశారు. రాబోయే రెండు తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని హెచ్చరికలు జారీ చేశారని లోతట్టు ప్రాంతాల్లో వున్న ప్రజలు సురక్షితంగా వుండాలని పేర్కొన్నారు. అరకట వేముల గ్రామంలో దాదాపు 18 లక్షల రూపా యలతో సిసి రోడ్లకు భూమిపూజ చేశారు. పాడిపశువుల రైతులకు మినీ గోకులం షెడ్లను మొదటి విడతగా మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఒ అలివేలమ్మ, ట్రాన్స్‌కో ఎఇ విజయుడు, ఎడిఎ చెంగలరాయుడు, ఏఒ కాత్యాయిని, ఎం ఇఒ శ్రీదేవి, నాయకులు బాలరం గయ్య, కులశేఖర్‌రెడ్డి, చెన్నారెడ్డి, రంగ య్య, సుదర్శ న్‌నాయుడు, రవి కుమార్‌రెడ్డి, సంజీవపురం పవన్, ఓబుల నాయుడు, గోవర్ధన్‌రాజు, శివశంకర్‌రెడ్డి, శివరామయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సిసి రోడ్లకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

## పల్లెలకు మంచి రోజులు వచ్చాయి..

### పల్లె పండుగ వారోత్సవాల్లో రాప్తాడు ఎమ్మెల్యే మాజీ మంత్రి పరిటాల సునీత

ఆత్మకూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవం కల్గిన వ్యక్తి కావడంతో రాష్ట్రంలో గ్రామాభివృద్ది పరుగులు పెడుతుందని రాప్తాడు నియోజ కవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు.పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బి,యాలేరు గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గోన్నారు.గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతకు గ్రామ ప్రజలు ర్యాలీ నిర్వహించి,ఘన స్వాగతం పలికారు.అనంతరం బి,యాలేరు పంచాయితీలో 36 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లుకు,9.20 లక్షలతో నిర్మించబోయే ఎనుముల షెడ్లకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ ఐదేళ్ల పాటు అనేక ఇబ్బ ందులు ఎదుర్కొన్న గ్రామాలకు ఇప్పుడు మంచిరోజులు వచ్చాయన్నారు.గత ప్రభుత్వ పాలనలో బి.యాలేరు గ్రామం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొ ందన్నారు.వైసీపీ నాయకులు అనేక దౌర్జన్యాలకు పాల్పడ్డారని,ఆ రోజు నేను ఎమ్మెల్యేగా లేకపోయిన ఈ గ్రామానికి అండగా నిలిచానని గుర్తు చేశారు.పేదవారి భూములు లాక్కున్నారని, రేషన్‌కార్డు లు,ఫించన్లు తొలగిం చారని మండిపడ్డారు.తొలగించన వీటన్నింటిని త్వరలోనే పునరుద్దరిస్తామన్నారు.గ్రామంలోని ఎస్‌సి కాలనీలో తాము ఇళ్ళపట్టాలు మంజూరు చేస్తే,వాటిని రద్దుచేసి వైసీపీ నాయకులు కాజేసే ప్రయత్నం చేశారన్నారు. బాధితులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేసిన పరిస్థితి కన్పిందన్నారు.గ్రామంలో ఉన్న సమస్యలను తీర్చే బాధ్యత నాదని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు హామీయి చ్చారు.గ్రామంలో స్మశనవాటికకు, పాఠ శాలకు ప్రహారీ గోడ, కమ్యూనిటి భవనాలు,పశువుల ఆసుపత్రి నిర్మిం చాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా,వాటి పరిష్కారానికి కృషిచేస్తానని హామీయిచ్చారు. ఆత్మకూరు మండలంలోనే 109 ఎనుముల షెడ్లు మంజూరైన్నాయని,100 రోజుల్లోనే రాప్తాడు నియోజకవర్గంలో సిసి రోడ్లుకు 25 కోట్లు రూపాయల నిధులు తీసుకొచ్చామన్నారు.రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా మని,పండ్ల తోటలకు,వాటర్‌షెడ్స్ నిర్మాణాల కోసం ప్రోత్సహకాలు అందిస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి త్వరలోనే ఇంటి పట్టాలు,ఇండ్లు,పెన్షన్లు,రేషన్‌కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి నాగరాజు నాయుడు, డిఎస్‌డిఒ ప్రతాప్‌రెడ్డి,డ్వామా ఏ,పిడి అనురాధ,డిఎల్‌డిఒ లలితాబాయి,డిఈ లక్ష్మినారాయణ,తహశీల్దార్ లక్ష్మినాయక్,ఎంపిడిఒ లక్ష్మి నరసింహ,హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి,కన్వీనర్ శ్రీనివాసులు,రాప్తాడు నియోజకవర్గ వాల్మీకి సాధికార కమిటీ అధ్యక్షులు కందుల ఓబుళపతి,మండల టిడిపి నాయకులు అక్కులప్ప, అద్దెప్ప,రామదాసు,బొమ్మయ్య,బాబా,పూల ఓబుళపతి, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.



సిసిరోడ్లు భూమిపూజ శిలాఫలంను అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## ఉత్తమ గ్రామ పంచాయితీగా హంపాపురం

### - 2,61,612 క్యూబిక్‌మీటర్లలో 78 రకాల నీటి నిలువ పనులు పూర్తి
### - ఉత్తమ పంచాయితీని ఎంపిక చేసిన కేంద్ర జల శక్తి అభియాన్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

వాటర్ షెడ్ పనుల కార్యాచరణ ద్వారాజాతీయ జలసంరక్షణలో ఉత్తమ గ్రామ పంచాయితీగా రాప్తాడు మండలంలోని హంపాపురం గ్రామాన్ని కేంద్ర జలశక్తి అభియాన్ వారు 2023 -24 సంవత్సరమునకుగాను ఎంపిక చేయడం జరిగింది. హంపాపురం గ్రామ పంచాయితీని డబ్ల్యూడిసి- పిఎంకెఎస్‌వై ( ప్రధానమంత్రి కృషిసించాయి యోజన (వాటర్‌షెడ్) పథకం కింద వాటర్ షెడ్ రగామంగా 2022-23 సంవత్సరంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ గ్రామంలో వాటర్‌షెడ్ కార్యక్రమాలు నిర్వ హణ చుటకు 1024 హెక్టార్ల విస్తీర్ణంకు 225 లక్షలు మం జూరు కావడం జరిగింది. 2023-24 సంవ త్సరంలో ఈ గ్రామంలో రూ.149 లక్షలు (ఉపాధిహామీ పథకం నిధుల కలి పి) ఖర్చు చేసి 78 వివిధ రకాల పనులను చేపట్టడం జరిగింది. ఈ గ్రామంలో అంతకు ముందు కేవలం 565 మి.మీ మాత్రమే. ఇక్కడి భూములు వర్షాధారంపై ఆధారపడనవి. తక్కువ వర్షపా తం వలన భూగర్భ జలాలు అడుగంటడం జరిగింది. ఈ గ్రామంలో భూగర్భ జలాలు 31 మీటర్లలోతు ఉండేవి. 2023-24లో గ్రామ పంచాయితీ వారి సహకారంతో వాటర్‌షెడ్ కమిటీ వారు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ నిధులతో వాటర్‌షెడ్, ఉపాధి హామీ పథ కం నిధులతో 78 రకాల నీటి నిలువ పనులను 2,61, 612 క్యూబిక్ మీటర్లలో చేపట్టి పూర్తిచేయడం జరిగింది. ఆ పనులు చేపట్టడం ద్వారా 33.75 హెక్టా మీటర్ల నీటిని నిలవ జరిగింది. తద్వారా భూ గర్భ జలాలు 25 మండలాలలో పెరగడం జరిగింది. ఈ పనులు చేపట్టడం ద్వా రా త్రాగునీరు, సాగునీరు పెరిగి రైతుల పంటల దిగుబడులు పెరగడం జరిగింది. పశు పక్షాదులకు త్రాగునీరు లభ్యం అవుతున్నది. వివిధ రకాల పండ్ల తోటల పెంపకంలో గ్రామంలో జీవన ప్రమాణాలు మెరుగుప డుతున్నవి.



హంపాపురం వాటర్ షెడ్‌ను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్లు (ఫైల్)



పనులను పరిశీలిస్తున్న జలశక్తి అభియాన్ కేంద్రం నోడల్ అధికారి ఆర్.ఆరుళ్లనందన్ (ఫైల్‌ఫోటో)

## టిడిపి సీనియర్ నేత డి ఫక్రుద్దీన్ అనారోగ్యంతో మృతి

పుట్టపర్తి (కలెక్టరేట్) అక్టోబర్ 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పుట్టపర్తి మండలం వెంగళమ్మచెరువు గ్రామానికి చెందిన డి,ఫక్రుద్దీన్(74)మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు.కొన్న రోజులుగా బెంగళూరులో చికిత్స పొందుతున్న ఆయన ఇటివలే ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు.కాగా వెంగళమ్మచెరువులోని స్వగృహంలో కన్నుమూశారు.కమ్యూనిష్టు భావజాలం కలిగిన ఆయన కొంతకాలం పాటు కమ్యూనిష్టు నేతలతో సిన్నిహితంగా ఉండేవారు.నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత ఆవిర్భావం నుంచే పార్టీలో చురుగ్గా ఉండేవారు.ఫక్రుద్దీన్ భార్య బీబీ టిడిపి తరుపున వెంగళమ్మచెరువు ఎంపిటీసిగా ఒక పర్యాయం గెలుపొందరు. నాటినుండి నేటిదాకా వీరి కుటుంబం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతోంది.ఆయన కుమారుడు బాబు ప్రస్తుతం సీనియర్ జర్నలిస్టుగా, ఏపియూడబ్ల్యూజే సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.కోడలు శకుంతల ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. కుమార్తె భను బెంగళూరులో స్థిరపడ్డా రు.మ నవరాళ్ల సాహితీ(యూ ,ఎస్, ఏ)జ్యోతిక (లండన్)లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఫకృద్దీన్ అంత్యక్రియలు బు ధవారం మధ్యాహ్నం వెంగ ళమ్మచెరువు గ్రామంలో నిర్వ హిస్తున్నట్లు కుటుంబ సభ్యు లు తెలిపారు. ఫకృ ద్దీన్ మృ తి పట్ల పుట్టపర్తి ఎమె ్మల్యే పల్లె సింధూరరెడ్డి, మాజి మం త్రి పల్లె రఘునాధ్‌రెడ్డి, పలు వురు నాయకులు, జర్నలి స్టుల తో పాటు ప్రముఖులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



టిడిపి సీనియర్ నేత డి ఫకృద్దీన్ (ఫైల్ ఫోటో)

## ప్రతి ఒక్కరినీ అక్షరాశ్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:

15 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ అక్షరాశ్యులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. మంగళవారం వయోజన విద్యాభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో గూగుల్ మీట్ విధానం ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతనంగా ఉల్లాస్ (సమాజంలో అందరికీ జీవితకాల అభ్యాసం) కార్యక్రమం ద్వారా సమాజంలో ఉన్న నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్దాలన్న ధ్యేయంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు వృత్తి నైపుణ్య అబి .వృద్ధి, ప్రాథమిక విద్య, సమానత్వాన్ని అందించడం, సంపూర్ణ వయో జన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం తదితర కార్య క్రమాలు ఉల్లాస్ యొక్క ముఖ్య లక్ష్యాలని కలెక్టర్ తెలిపారు. మూడు సంవత్సరాల పాటు జరిగే ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధంగా ప్రజా హితం కోసం ఉద్యోగులు, స్వచ్ఛంధ సేవ సం స్థలు, సామాజిక కార్యకర్తలు ఉల్లాస్ కార్యక్రమంలో క్రియాశీలకంగా భాగస్వామ్యం కావాలని కోరారు. విద్యాశ్రాఖ, డిఆర్‌డిఎ, ఐసిడిఎస్, పంచాయతీ, గ్రామ, వార్డు సచివాల యాల శాఖలు ప్రముఖ పాత్ర వహించి ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వయోజ న విద్య శాఖ డైరెక్టర్ ఆంజనేయులు, ఎపిఓ సుబ్రహ్మణ్యం రెడ్డి, సూపర్‌వై జర్ మధుసూధన్, విద్యాశాఖ అధికారి మీనాక్షి, డిఆర్‌డిఓ పిడి నరసయ్య, ఐసి డిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగమల్లేశ్వరీ, డిపిఓ సమత తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

## వాల్మీకుల చిరకాల కోరిక తీర్చండి.



వాల్మీకి చిత్రపటాన్ని మంత్రిలోకేష్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ లో దశాబ్దాల కాలంగా ఎస్టీ పునరుద్దరణ కోసం ఎదురు చూస్తున్న వాల్మీ కి/బోయల కోరిక తీర్చా లని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాష్ట్ర మానవ వన రుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబును కోరారు. మంగళ వారం ఉదయం ఉండ వల్లిలో ని సీఎం నివాసంలో మంత్రి లోకేష్‌ను కలిసి ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయా ంలో వాల్మీకి/బో యలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అప్పట్లో ఈ సమస్యపై శాస్త్రీయ అధ్యయనం చేయించి, కేంద్రానికి సిఫారసు చేశా రన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వాలు కొలువు తీరిన నేపథ్యంలలో మళ్లీ వాల్మీకుల్లో కొత్త ఆశలు చిగురించాయన్నారు. దశాబ్దాల బోయల కల నెరవేర్చడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 17వ తేదీన మహర్షి వాల్మీకి జయంతిని పురస్క రించుకుని ముందుగానే మంత్రి లోకేష్‌కు శుబాకాంక్షలు తెలియజేశారు. వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని కాలవ శ్రీనివాసులు మంత్రి లోకేష్‌కు బహుకరించారు.

## పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించిన మంత్రి సవిత

పెనుకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రమైన పెనుకొండ పట్టణ అభివృద్ధి పై రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, చేనేత జోళిశాఖ మా త్యులు ఎస్. సవిత దృష్టి సారించారు. మంగళవారం ఆమె పట్టణంలో జాతీయ రహదారి సమీపంలో నెలకొన్న శ్రీకృష్ణదేవాయల సర్కిల్లో పలు అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. చేపట్టాల్సిన అభి వృద్ధి పనులను పరిశీలించారు. అదే విధంగా పట్టణాన్ని సుందరీకరణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి సవిత



అభివృద్ధి పనులపై అధికారులకు సూచనలు ఇస్తున్న మంత్రి సవిత

## చెన్నంపల్లి ,కెకె అగ్రహారంలో పల్లెపండుగ



సిసిరోడ్లకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ,అదికారులు

బుక్కరాయసముద్రం అక్టోబర్ 15 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నం పల్లి, కెకె,గ్రహారం గ్రామ ంల్లో మంగళవారం పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅథి తులుగా ఎంపీపీ దాసరి సునీత పాల్గొన్నారు.పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయితీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణం పనులకు ఎంపీడిఓ ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు ఎంపీపీ దాసరి సునీత భూమిపూజచేశారు.వారితోపాటు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు మల్లికార్జున,ఎంపీడిఓ సాల్మన్,ఈవోఆర్డి సదాశివ,పిఆర్జెఇ మద్దిలేటి,మండల ఇంజనీర్ శివరామకృష్ణ,టెక్నికల్ అసిసెంట్ క్రిష్టప్ప, కుళ్ళాయిస్వామి, పంచాయితీ సెక్రటరీ,మండల టిడిపి నాయకులు మల్లికార్జునరెడ్డి, కుళ్ళాయి రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,బుల్లే నారాయణస్వామి, గోవిం దురెడ్డి, రాము, సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

## రీచ్‌ల వద్దనే ఇసుక పొందవచ్చు

### - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబర్ 15, ప్రభాతవార్త

ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలోని ఆయా రీచ్‌ల వద్ద మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటలలోపు నేరుగా ఆఫ్‌లైన్ విధానం ద్వారా ఇసుకను పొందవచ్చని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలియజేశారు. మంగళవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, భూగర్భ గనుల శాఖ కమీషనర్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇసుక సరఫరా విషయమై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వినియోగదారులకు కావాల్సిన ఇసుక సరఫరకుసంబంధించి ఆయా రీచ్‌ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గురువారం నుండి బత్తలపల్లి మండలం సిసి రేవు, ముదిగుబ్బ మండలం పిసి రేవు పాయింట్లలో నేరుగా ఇసుకను బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఇసుక కావాల్సిన వినియోగదారులు తమ ఆధార్ కార్డుతో రీచ్‌లు ఉన్న ప్రాంతానికి వెళ్ళి వారి మొబైల్ నెంబర్, భవన నిర్మాణ పనుల వివరాలను తెలియజేసి ఇసుకను అక్కడే బుక్ చేసుకోవచ్చన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



పాల్గొన్న అధికారులు

## కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా సవిత

పెనుకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, జోలి శాఖ మాత్యులు ఎస్.సవిత నియమించపడ్డారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమె అనుచరులు అభినందనలు తెలియజేశారు.



కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా నియమింపబడ్డ మంత్రి సవిత